

Dr.G.Rajesh

CMD INB MEDIA GROUP

TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 92 ఎడిటర్ : జి.రాజేష్ ఆదివారం 28 జూన్ 2026 పేజీలు : 6 వెల రూ. 4.00


# నాలుగు జిల్లాల తలరాత మార్చే వెలిగొండ

- వెలిగొండ నిర్వాసితులకు న్యాయం చేస్తాం
- వెలిగొండ ఫేజ్-1 ద్వారా ఈ సీజన్‌కే నీళ్లు
- ప్రాజెక్టుపై గత పాలకులది డ్రామా...మోసం
- కులాలు చూడొద్దు... అభివృద్ధి చూడండి
- నాలుగు జిల్లాల తలరాత మార్చే వెలిగొండ
- భూములు ఇచ్చిన రైతులు త్యాగం మరువలేనిది
- తొలివిడతలో నిర్వాసితులకు 300 కోట్ల పరిహారం
- కృష్ణాజలాలు వస్తాయని ఎవ్వరూ ఊహించలేదు
- గత ప్రభుత్వ పూర్తిచేయకుండానే ప్రారంభోత్సవం
- వెలిగొండ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు
- నిర్వాసిత రైతులతె సిఎం చంద్రబాబు భేటీ



మార్కాపురం,ఐఎన్‌బిటైమ్స్

ప్రాజెక్టులకు భూములిచ్చి సహకరిస్తున్న రైతులు, నిర్వాసితులు ఆనందంగా ఉండేలా చూడడం ప్రభుత్వాల బాధ్యత అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని తాము పాలన చేపడుతున్నామని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని, అలాగే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని.. ఇందుకు తనది గ్యారెంటీ అంటూ ముఖ్యమంత్రి ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మార్కాపురం జిల్లా యర్రగొం డపాలెం నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా గంటవానిపల్లెలో వెలిగొండ ప్రాజెక్టు పనుల్ని పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును అధికారులు సీఎంకు వివరించారు.

ఈ సందర్భంగా రైతులు, నిర్వాసితులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి 2,351 మంది నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిమిత్తం రూ.300 కోట్ల విలువైన చెక్కును ముఖ్యమంత్రి అందించారు

మిగతా 2లో

# అమరావతికి వైకాపా నేతల రాకతో ఉద్రిక్తత

- వారి పర్యటనను అడ్డుకుని తిప్పిపంపిన రైతులు
- అమరావతిలో పర్యటించే అధికారం లేదని ఉద్ఘాటన
- అప్పుడేమో మూడు రాజధానులు..ఇప్పుడేమో మావిగన్
- వైకాపా నేతలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- పరస్పర దాడులతో పోలీసుల రంగప్రవేశం

2లో

# 14 నైబర్‌హుడ్ సెంటర్లకు ఉచిత రవాణా

ఉచిత రవాణా సౌకర్యం కల్పించే లక్ష్యంతో ఈ-ఆటోల పంపిణీని

రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్

ఈ- ఆటోలను ప్రారంభించిన మంత్రి సీతక్క



2లో

# మార్కెట్లోకి 'మేడిన్ ఆంధ్ర' బంగారం



-కర్నూలులో అమ్మకాలు ప్రారంభం

జొన్నగిరి గనుల నుంచి జియో మైసూర్ సంస్థ ఉత్పత్తి చేసిన బంగారు బిస్కెట్లను అమ్మకానికి

ఈ చారిత్రక ఘట్టంతో కర్నూలు జిల్లా పేరు దేశవ్యాప్తంగా మరోసారి మార్మోగుతోంది.

2లో

# సంజీవిని గేమ్‌ఛేంజర్ పథకం

- ఆగస్టు 15 నుంచి అన్ని జిల్లాల్లో అమలు
- మార్కాపురంను జిల్లా చేసి మాట నిలబెట్టాం
- రైతులు సేంద్రియ వ్యవసాయం దిశగా సాగాలి
- సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రారంభించిన చంద్రబాబు



మార్కాపురం,ఐఎన్‌బిటైమ్స్

ప్రజల అండ ఉంటే కొండనైనా ఢీ కొట్టే శక్తి తనకు వస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. మార్కాపురంను ప్రత్యేక జిల్లాగా చేసి ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నామన్నారు. కిష్టంశెట్టిపల్లిలో పర్యటించిన ఆయన.. సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. ప్రజలు ఆనందంగా ఉండేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసం సంజీవని లాంటి వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. సంజీవని పథకం ఒక గేమ్ ఛేంజర్ అని అన్నారు. ఆగస్టు 15 నుంచి అన్ని జిల్లాల్లో సంజీవని పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. యోగా, ధ్యానం వంటి మంచి అలవాట్లతో మీ ఆరోగ్యం.. మీ చేతుల్లోనే ఉంటుంది. పిల్లలకు పౌష్టికాహారం పెట్టాలి.. తాజా ఆహారం తీసుకోవాలి.

మిగతా 2లో

# సీషెల్స్ చేరుకున్న ప్రధాని మోడీ

ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు



2లో

# రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు



భారత్ ట్యాక్సీలో ఇలాంటి శ్రమదోపిడీ ఉండదని హోం మంత్రి హామీ

గుజరాత్‌లో తాజాగా భారత్ ట్యాక్సీ సేవలు

కార్పొరేట్ యాప్‌లు ఒక క్రమపద్ధతితో శ్రమదోపిడీ చేస్తున్నాయి

గుజరాత్‌లో ట్యాక్సీ సేవలు ప్రారంభించిన అమిత్ షా

# సంక్షేమంతో పాటు... అభివృద్ధి కూడా ముఖ్యమే




2లో

- కేవలం సంక్షేమంతో అభివృద్ధిని సాధించలేం రోడ్లు, ఆస్పత్రులు, స్కూళ్లను అభివృద్ధి చేయాలి
- కులాల పేరుతో హాస్టళ్ల ఏర్పాటు సరికాదు
- కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇదే చేస్తున్నాం
- కేవలం బటన్ నొక్కితే వైకాపా గతేమయ్యిందో చూశాం
- అభివృద్ధిపై గ్రామస్థాయిలో జనసేన ఆధ్వర్యంలో చర్చ సాగాలి
- వైకాపా కులరాజకీయాలతో భ్రష్టు పట్టించే యత్నం

# పుంజుకుంటున్న నైరుతి రనుతుపవనాలు

- తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ
- కేంద్రం చల్లని కబురు చురకుగా కదులుతున్నాయన్న వాతావరణ శాఖ
- ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు



2లో

# నాలుగు జిల్లాల తలరాత మార్చే వెలిగొండ



ప్రాజెక్టు పరిధిలోని రైతులు, నిర్వాసితులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. వెలిగొండ ప్రాజెక్టు చరిత్ర, మార్కాపురం జిల్లా అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ప్రాజెక్టుకు భూములివ్వడం అంటే త్యాగం చేసినట్టే. పూర్వీకుల నుంచి వచ్చిన భూములను ప్రాజెక్టు కోసం వదులుకున్నారు. వెలిగొండ ప్రాజెక్టు నాలుగు జిల్లాల తలరాతను మారుస్తుంది. ఈ ప్రాంతంలో ఫ్లోరైడ్ సమస్యలు ఉన్నాయి. దీంతో ఇక్కడి స్థానికులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. మార్కాపురం ప్రాంతం అంటే కరవు ప్రాంతమని పేరు. ఈ ప్రాంతానికి కృష్ణా నీళ్లు వస్తాయని ఎవ్వరూ అనుకోలేదు. మార్కాపురం ప్రాంతానికి కృష్ణా నీళ్లిచ్చేందుకు ఎన్టీఆర్ 1985లోనే ఆలోచన చేశారు. దీని కోసం ఓ కమిటీని వేశారు. ఎన్టీఆర్ హయాంలోనే వెలిగొండ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. 1995లో ప్రకాశం జిల్లా పర్యటనకు ఎప్పుడు వచ్చినా వెలిగొండ ప్రాజెక్టు గురించే అడిగేవాళ్లు. వరద వస్తే.

. 1996లో వెలిగొండకు శంకుస్థాపన చేశాం. వెలిగొండ ప్రాజెక్టుకు ప్రస్తుత లెక్కల ప్రకారం రూ.10,580 కోట్లు ఖర్చు అవుతుంది. ఇప్పటి వరకు రూ.6,736 కోట్లు ఖర్చు చేశాం. ఇంకా రూ.3,844 కోట్లు ఖర్చు పెట్టాలి. రూ.1,932 కోట్లు తొలి విడతలో ఖర్చు పెట్టాలి. మలి విడత లో రూ.1906 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉంది. 2024లో ప్రభుత్వం వచ్చాక రూ.759 కోట్లు ఖర్చు చేశాం. నిర్వాసితుల కోసం రూ.905 కోట్లు మంజూరు చేసి రూ.300 కోట్లు విడుదల చేశాం. ప్రస్తుతం బ్యాంకులకు శెలవులు ఉన్నందున మరో రెండు రోజుల్లో నిర్వాసితుల ఖాతాల్లో ఆర్ అండ్ ఆర్ డబ్బులు జమ అవుతాయి. ఆర్థికంగా ఇబ్బందులున్నాయి. అయినా వెలిగొండ సహా వివిధ

**ప్రాజెక్టులను ప్రాధాన్యతల వారీగా పూర్తి చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.**

వెలిగొండతో నాలుగు జిల్లా తలరాతలు మారతాయి...ప్రాజెక్టు కోసం త్యాగాలు చేసిన రైతులు, నిర్వాసితుల జీవితాలు మెరుగ్గా ఉంటాయి. 2,351 మంది నిర్వాసితులకు రూ.300 కోట్లు జమ చేస్తున్నాం. కలనూతల, సుంకేశుల, చింతలముడిపి, బుడుంచెర్ల, కాటంరాజు తండా, సాయిరాం నగర్, మెట్టి గొంది, బసవాయిపల్లి, లక్ష్మీపురం, అక్కచెరువు, గొట్టిపాడు గ్రామాల నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ నిధులు ఇస్తున్నాం. కొత్తగా నిర్మించబోయే కలెక్టరేట్ పక్కన కొన్ని గ్రామాల నిర్వాసితులకు పునరావాసం కల్పిస్తున్నాం. నిర్వాసితుల త్యాగం వల్ల 4.47 లక్షల ఎకరాలకు నీళ్లు అందుతాయి. 23 లక్షల మందికి తాగునీరు లభిస్తాయి. వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-1 ద్వారా ఈ సీజన్ లో నీళ్లను అందిస్తాం. ఫేజ్-1 కింద 1.19 లక్షల ఎకరాలకు నీళ్లు, 4 లక్షల మందికి తాగునీరు అందిస్తాం. ఫేజ్-2 కింద 3.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 11.25 లక్షల మందికి తాగునీరు అందుతుంది.

# సంక్షేమంతో పాటు... అభివృద్ధి కూడా ముఖ్యమే




అమరావతి,జూన్27 ఒక్క సంక్షేమ పథకాలే కాదు..అభివృద్ధి కూడా ముఖ్యమన్నది జనసేన విదానమని ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల విషయంలో జనసేన పార్టీకి ఎలాంటి వ్యతిరేకత లేదని అన్నారు. నిజంగా నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నవారికి ప్రభుత్వ సహాయం, ఉచిత పథకాలు అవసరమేనని ఆయన పేర్కొన్నారు. అయితే సంక్షేమం పేరుతో మాత్రమే ప్రభుత్వాన్ని నడపడం సాధ్యం కాదని, ప్రజలు అభివృద్ధిని కూడా కోరుకుంటారని వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనసేన నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ కార్యాచరణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్ల అభివృద్ధి కూడా చాలా ముఖ్యమని అన్నారు. దీనిపై గ్రామస్థాయిలోనే చర్చ సాగాలని పార్టీ నేతలకు పవన్ సూచించారు. కేవలం బటన్ నొక్కి నగదు బదిలీలు చేస్తే ప్రజలు ఎప్పటికీ ఓట్లు వేస్తారనే భావన సరికాదని అన్నారు... అలాంటి రాజకీయాలకు నిలువెత్తు ఉదాహరణ గత ప్రభుత్వం అని, సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కూడా సమానంగా ఉండాలని ఆయన చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, రోడ్ల నిర్మాణం వంటి అంశాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని పవన్ విమర్శించారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎంతసేపు బటన్ నొక్కి డబ్బులు పంపించామని చెప్పడం కంటే, ప్రజలు ప్రయాణించే రోడ్లు ఎవరు వేశారు? దశాబ్దాలుగా నిర్మించని రహదారులు ఇప్పుడు ఎలా నిర్మితమయ్యాయి? అనే విషయాలను కూడా చూడాలని పవన్ కల్యాణ్ అన్నారు.. ప్రజలకు సంక్షేమం ఎంత అవసరమో, నాణ్యమైన రహదారులు, ఆసుపత్రులు, ఇతర మౌలిక వసతులు కూడా అంతే అవసరమని అభిప్రాయపడ్డారు. ఎన్ని ఉచిత పథకాలు అమలు చేసినా ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందరని పేర్కొన్నారు. వైకాపా నేతలు ఎప్పుడూ విధానాలపై మాట్లాడరని.. తిట్ల దండకం అందుకుంటారని జనసేన అధినేత, అన్నారు.

## అమరావతికి వైకాపా నేతల రాకతో ఉద్రిక్తత

అమరావతి,జూన్27 అమరావతి ప్రాంతంలో వైసీపీ నేతల పర్యటన ఉద్రిక్తతకు దారితీసింది. శనివారం పెనుమాక సందర్శనకు వచ్చిన వైసీపీ నేతల బృందాన్ని ఉండవల్లి వద్ద రాజధాని రైతులు అడ్డుకున్నారు. వాహనాలు ముందుకు వెళ్లకుండా రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 'రాజధాని ద్రోహి జగన్, గో బ్యాక్' అంటూ రైతులు నినాదాలు చేశారు. వైసీపీ నేతలు ఏ మొహం పెట్టుకుని రాజధానికి వస్తారని ప్రశ్నించారు. మావిగన్ వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి వైసీపీ నేతల పర్యటనకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు.ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. వైకాపా నేతలు గో బ్యాక్ అంటూ పెనుమాక, కృష్ణాయపాలెంలో రైతులు ర్యాలీ నిర్వహించారు. రాజధానిగా అమరావతిని అంగీకరించాకే పర్యటించాలని డిమాండ్ చేశారు. రాజధాని ప్రాంతంలో రైతుల మధ్య విభేదాలు సృష్టించేందుకు వైకాపా ప్రయత్నిస్తోందని ఆ ప్రాంత వాసులు ఆరోపించారు. ఇందులో భాగంగానే గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నాయకులతో ఆ పార్టీ.. రాజధాని పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసిందని విమర్శించారు. ఈ కమిటీ శనివారం రాజధాని ప్రాంతంలోని పెనుమాక పర్యటనకు రావడంతో రైతులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. అమరావతి జేఏసీ ఆధ్వర్యంలో ఉండవల్లి, పెనుమాక ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వైకాపా నేతలు ప్రకాశం బ్యారేజీ నుంచి ఉండవల్లి వద్దకు రాగానే రైతులంతా వెళ్లి అడ్డుగా నిల్చున్నారు. పేర్ని నాని, లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్ తదితరులపై రైతుల తిరుగుబడ్డారు.

## సీషెల్స్ చేరుకున్న ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,జూన్27: భారత ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్ వెళ్లారు. శనివారం సాయంత్రం సీషెల్స్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అక్కడ ఆయనకు ఘన స్వాగతం లభించింది. ప్రవాస భారతీయులు.. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ఆయనకు స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టులోని జనం మోదీ, మోదీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీషెల్స్ ఎయిర్‌పోర్టులో తనకు లభించిన ఘన స్వాగతంపై ప్రధాని మోదీ ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. పోస్టులో.. 'అద్భుతమైన సాంస్కృతిక అనుబంధం. సీషెల్స్ ఎయిర్‌పోర్టులో లభించిన స్వాగతంలో కచ్ డ్యాన్స్ కూడా భాగమైంది. మన ప్రవాస భారతీయులు భారతదేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతులను కాపాడుకుంటున్న తీరు నిజంగా అభినందనీయం' అని పేర్కొన్నారు. ఇక, పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య జరిగిన పలు ఒప్పందాలపై ప్రధాని మోదీ సంతకాలు చేశారు. అనంతరం బొటానికల్ గార్డెన్‌కు వెళ్లారు. 194 ఏళ్ల తాబేలును వీక్షించారు. ఆ తర్వాత ప్రవాస భారతీయులతో మోదీ సమావేశం అయ్యారు.

## 14 నైబర్‌హుడ్ సెంటర్లకు ఉచిత రవాణా

హైదరాబాద్,జూన్27(ఆర్ఎన్ఎ):దివ్యాంగుల కోసం రాష్ట్రంలోని 14 నైబర్‌హుడ్ సెంటర్లకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించే లక్ష్యంతో ఈ-ఆటోల పంపిణీని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. హెలెన్ కెల్లర్ జయంతి సందర్భంగా దివ్యాంగుల రవాణా సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఈ-ఆటోలను పంపిణీ చేయడం శుభపరిణామమని మంత్రి సీతక్క అన్నారు. దివ్యాంగులు జీవితాన్ని సవాల్‌గా స్వీకరిస్తే అసాధారణ విజయాలను సాధించగలరని ఆమె పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. 'వైకల్యం అనేది కేవలం శారీరక లోపమే. మానవత్వంలేని వారే అసలైన దివ్యాంగులు. ఇతరులను అవమానించే అహంకారం కూడా ఒక రకమైన వైకల్యమే. పుట్టుకతో వచ్చిన లోపాలను తల్లిదండ్రుల ప్రోత్సాహం, సరైన శిక్షణ, సమాజం సహకారంతో అధిగమించవచ్చు. చూపు, వినికిడి లేకపోయినా హెలెన్ కెల్లర్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచారు' అని అన్నారు.

## రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు




గాంధనగర్,జూన్27: రెండేళ్లల్లో 500 నగరాలకు ఈ ట్యాక్సీ సేవలు విస్తరిస్తాయని హోం మంత్రి అమిత్ షా చెప్పారు. గుజరాత్‌లో తాజాగా భారత్ ట్యాక్సీ సేవలను ఆయన ప్రారంభించారు. కోఆపరేటివ్ మోడల్‌లో డ్రైవర్లే భాగస్వాములుగా ఉండే ఈ యాప్ ప్రారంభ వేడుకల్లో హోం మంత్రి ప్రసంగిస్తూ ట్యాక్సీ సేవలు ప్రస్తుతం నిత్యావసరంగా మారాయని అన్నారు. భారత్ ట్యాక్సీలో ఇలాంటి శ్రమదోపిడీ ఉండదని హోం మంత్రి హామీ ఇచ్చారు. ఒక న్యాయమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని అన్నారు. ఇటీవల కాలంలో ఈ రంగం గణనీయంగా విస్తరించిందని అన్నారు. ప్రస్తుతం ద్విచక్రవాహనాలు కూడా బైక్ ట్యాక్సీలుగా కుంభమేళా లాంటి భారీ ఈవెంట్స్‌లో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ప్రైవేటు రైడ్ హెయిలింగ్ యాప్స్‌పై కూడా విమర్శలు గుప్పించారు. కార్పొరేట్ యాప్‌లు ఒక క్రమపద్ధతితో శ్రమదోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. రవాణా ఆపరేటర్లను డ్రైవర్లుగా పిలవడం కంటే సారథులని పిలుస్తానని చెప్పారు. ప్రైవేటు ఆపరేటర్లే అధిక శాతం లాభాలు దండుకుని వర్కర్లను వేధించిన ఘటనలు ఉన్నాయని అన్నారు. వినియోగదారులు, డ్రైవర్లకు ఎలాంటి నష్టం చేకూర్చని వ్యవస్థ ఇదేనని అన్నారు. ఇప్పటికే 7 లక్షల మంది డ్రైవర్లు ఈ యాప్‌లో భాగస్వాములయ్యారని అన్నారు. సుస్థిర ఆర్థిక భద్రతను సొంతం చేసుకున్నారని అన్నారు. భారత్ ట్యాక్సీలో రేట్లు ఎక్కువగా ఉన్నాయన్న వాదనలను కూడా హోం మంత్రి కొట్టిపారేశారు. ప్రత్యర్థి యాప్‌లు కావాలనే వ్యూహాత్మకంగా తమ ధరలను తగ్గిస్తున్నాయని కూడా హోం మంత్రి ఆరోపించారు. ఈ యాప్‌ను మార్కెట్ నుంచి తప్పించేందుకు ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. '

## పుంజుకుంటున్న నైరుతి రుతుపవనాలు

హైదరాబాద్,జూన్ 27 ( నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించి రోజులు గడుస్తున్నా వర్షాలు లేక తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లని కబురు అందించింది. రుతుపవనాలు ఆలస్యంగా పుంజుకోవడంతో రాష్ట్రంలో వర్షపాతం కొరత ఏర్పడింది. అయితే తాజాగా రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, దీని ప్రభావంతో తెలంగాణవ్యాప్తంగా రానున్న ఏడు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని స్పష్టంచేసింది. వాతావరణ కేంద్రం తాజా అంచనాల ప్రకారం.. ఇవాళ ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఈ రెండు జిల్లాలకు 'ఎల్లో అలర్ట్' జారీచేశారు.

## మార్కెట్లోకి 'మేడిన్ ఆంధ్ర' బంగారం

అమరావతి, ఏపీ ప్రజల చిరకాల స్వప్నం నిజమైంది. రాష్ట్రంలోనే వెలికితీసిన 'మేడిన్ ఆంధ్ర' బంగారం ఇప్పుడు మార్కెట్లో అందుబాటులోకి వచ్చింది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి గనుల నుంచి జియో మైసూర్ సంస్థ ఉత్పత్తి చేసిన బంగారు బిస్కెట్లను అమ్మకానికి ఉంచారు. ఈ చారిత్రక ఘట్టంతో కర్నూలు జిల్లా పేరు దేశవ్యాప్తంగా మరోసారి మార్మోగుతోంది.
ప్రస్తుతం 50 గ్రాములు, 100 గ్రాములు, 500 గ్రాముల బిస్కెట్ల రూపంలో ఈ బంగారాన్ని విక్రయిస్తున్నారు. ఈ బిస్కెట్లపై ఏపీ మ్యాప్‌తో పాటుగా 'జొన్నగిరి గోల్డ్‌మైన్స్' అనే పేరును ముద్రించారు. బంగారం స్వచ్ఛతను తెలియజేసేలా '999' నంబర్‌ను కూడా వేశారు. ఇది 24 క్యారెట్ల అత్యంత స్వచ్ఛమైన బంగారమని వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం 500 గ్రాముల బిస్కెట్ విలువ సుమారు రూ.75 లక్షలకు పైనే ఉంటుందని అంచనా. ప్రస్తుతం కర్నూలులోని షరాఫ్ బజార్లో కొందరు వ్యాపారుల వద్ద ఈ బంగారు బిస్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ నెల 24న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా జియో మైసూర్-జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రాజెక్టు లాంఛనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే.

# సంజీవిని గేమ్‌ఛేంజర్ పథకం

జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి. వీలైనంత వరకు ఎరువులు తక్కువగా వాడాలి. యూరియా ఎక్కువ వేస్తే పంటను కొనేందుకు సిద్ధంగా లేరు. చాలా మంది ప్రకృతి సేద్యం వైపు అడుగులు వేస్తున్నారు. రాష్ట్రంలో 20 లక్షల మంది రైతులు ప్రకృతి సేద్యం చేస్తున్నారు. భవిష్యత్‌లో పెద్ద కుటుంబాలను ఆదరిస్తాం.
ఇంటి కోసం, రేషన్ కార్డు కోసం పిల్లలు, తల్లిదండ్రుల నుంచి విడిపోతున్నారు. చాలా దేశాల్లో జనాభా తగ్గిపోతోంది. జనాభా పెరగాల్సిన అవసరం ఉంది. 40 ఏళ్ల తర్వాత ఏం జరుగు తుందో దాని గురించి ఇప్పుడే ఆలోచి స్తాను. నా కంటే ఇన్నోవేషన్ తెచ్చేవారు ఎవరూ ఉండరు. ఇటీవల జెన్ జీ... జెన్ జీ మాట ఎక్కువగా వినిపిస్తోంది. నేనే అందరికంటే పెద్ద జెన్‌జీని. నా కంటే ఇన్నోవేటివ్‌గా ఆలోచించేవారు ఎవరూ ఉండరు. ఇన్నోవేషన్‌తో ముందుకు వస్తే అండగా ఉంటానని అన్నారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి. వెలిగొండ ప్రాజెక్టు.. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు జీవనాడి. ఈ రెండు ప్రాజెక్టులను పూర్తి చేసి తీరుతాం. గొడ్డలి పార్టీకి మద్దతు ఇచ్చేవారు ఆత్మవిమర్శ చేసుకోవాలి. అమరావతిపై వైకాపా కుట్రలు జరుగుతూనే ఉన్నాయి.
అమరావతిని నంబర్ 1 నగరంగా, రాజధానిగా తీర్చిదిద్దుతాం. అమ రావతి మా రాజధాని అని కాలర్ ఎగరేసి చెప్పుకొనేలా నిర్మిస్తాంఅని చంద్రబాబు అన్నారు. వైసీపీ హయాంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు విమర్శలు గుప్పిం చారు. ప్రజల కోసమే కూటమి ఏర్పడింద న్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని తెలిపారు.

# సవాళ్లతో మరోసారి దద్దరిల్లిన తాడిపత్రి

## ప్రభాకర్ రెడ్డి, పెద్దారెడ్డి హౌస్ అరెస్టు!

తాడిపత్రి, జూన్26: అనంతపురం జిల్లా రాజకీయాల్లో తాడిపత్రి స్టైలే వేరు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి, వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డి మధ్య పొలిటికల్ హీట్ కాగుతూనే ఉంటుంది. తాజాగా మరోసారి అలాంటి పరిస్థితి ఏర్పడింది. జేసీ ప్రభాకర్ రెడ్డి చేస్తున్న రాజకీయాలకు వ్యతిరేకంగా తాడిపత్రి సెంటర్‌లోని గాంధీ విగ్రహం వద్ద దీక్ష చేస్తున్నట్టు కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రకటించారు. దీనికి వ్యతిరేకంగా జేసీ ప్రభాకర్ రెడ్డి ఏకంగా వైసీపీ నేతల ఇంటి ముందే ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఇలా ఇరు వర్గాల నుంచి వచ్చిన ప్రకటనతో తాడిపత్రిలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో భారీగా మోహరించిన పోలీసులుల ఇరువురిని ఇంటి నుంచి బయట అడుగు పెట్టనీయకుండా కట్టడి చేశారు. అటు అనంతపురం జిల్లా వ్యాప్తంగా కూడా కీలక నేతలను అడ్డుకున్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సరే తాడిపత్రిలో మాత్రం రాజకీయం వేరుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు ఉద్రిక్తతలు, రాజకీయ సవాళ్లు సాగుతూనే ఉంటాయి. హింసాత్మక రాజకీయాలు చేస్తున్నారని పెద్దారెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డి మధ్య నిత్యం వివాదాల సుడులురేగుతూనే ఉంటాయి. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితి ఏర్పడింది.

జేసీ ప్రభాకర్ రెడ్డి రాజకీయాలకు వ్యతిరేకంగా దీక్ష చేపట్టారు పెద్దారెడ్డి. తాడిపత్రి నడిబొడ్డున ఉన్న గాంధీ బొమ్మ సెంటర్‌లో తన అనుచరులు, నేతలతో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. దీనికి జిల్లా వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు సంఘీభావం ప్రకటించారు. భారీగా తరలివచ్చేందుకు ప్లాన్ చేశారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి చేస్తున్న కార్యక్రమానికి కౌంటర్‌గా టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆందోళనలకు పిలుపునిచ్చారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఇంటి ముందు తాను నిరసన చేస్తున్నట్టు ప్రకటించారు. అధికారంలో ఉన్న తనతోపాటు టీడీపీ శ్రేణులను కేసులు పెట్టి హింసించిన వ్యక్తి ఇప్పుడు దీక్షలు చేయడాన్ని తప్పుపట్టారు జేసీ ప్రభాకర్ రెడ్డి. ఇలాంటి వ్యక్తులు చేసే ప్రయత్నాలను అడ్డుకుంటామని అన్నారు. ఇలా రెండు వర్గాల పోటాపోటీ నిరసనలతో తాడిపత్రి రాజకీయం మరోసారి రాజుకుంది. ఓవైపు మొహ్రం, కీలక నేతలు ఈ మధ్య ఆ ప్రాంతాల్లో పర్యటించారు. పరిస్థితి సున్నితంగా ఉన్న టైంలో ఇరు నేతల సవాళ్లు, ప్రతిసవాళ్లతో వాతావరణం మరింత హీట్ ఎక్కింది. అందుకే దీన్ని కట్టడి చేసేందుకు భారీ సంఖ్యలో పోలీసులు ఆ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ ప్రాంతం వారు తప్ప వేరే వారిని అటుగా రానివ్వలేదు. నిరసనలకు పిలుపునిచ్చిన జేసీ ప్రభాకర్ రెడ్డి, పెద్దారెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. బయటకు రాకుండా అడ్డుకున్నారు.



మరోవైపు పెద్దారెడ్డి పిలుపు మేరకు చలో తాడిపత్రి అంటూ కొందరు అనంతపురం జిల్లాలోని వైసీపీ నేతలు జెండాలు ఎత్తారు. వారిని కూడా పోలీసులు కట్టడి చేశారు. అనంతపురం అర్బన్, శింగనమల, గుంతకల్లు, ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు చెందిన వారందర్నీ కంట్రోల్ చేశారు. చాలా మందిని ఇంటి నుంచి రాక ముందే నిర్బంధించారు. పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నందున నేతలను తాడిపత్రిలోకి అనుమతించలేమని స్పష్టం చేశారు. అయితే పెద్దారెడ్డి మాత్రం తన ఇంటి ఆవరంలోనే బైఠాయించి నిరసన చేపట్టారు. పోలీసుల తీరుపై వైసీపీ నేతలు మండిపడుతున్నారు. దౌర్జన్యాలు చేస్తున్న జేసీ వర్గాలను కట్టడి చేయకుండా తమపై ప్రతాపం చూపించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని తాము శాంతియుతంగా దీక్షలు చేయడానికి అనుమతి ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. పోలీసులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆత్మకూరు, కోలగుట్ల గ్రామాల్లో ప్రతి పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు ..



ఐ ఎన్ బి టైమ్స్ దుర్గి జూన్ 27: పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలంలోని కొలగుట్ల మరియు ఆత్మకూరు గ్రామాలలో పల్నాడు జిల్లా ఏరువాక కేంద్రం నుండి శాస్త్రవేత్తలు డాక్టర్ నగేష్ , సత్య గోపాల్ పర్యటించి పత్తి పంటను పరిశీలించారు.ఈ సందర్భంగా, పత్తి పంట పరిశీలించి రసం పిలిచే పురుగులకు గాను మోనోక్రోటోఫాస్ (1:4 ) మందు : నీరు నిష్పత్తిలో కాండంనికి మందు పూయాలని(స్టెమ్ అప్లికేషన్)తెలియజేశారు ఈ పద్ధతిని పంట యెక్క 30 రోజులు ఒకసారి 60 రోజులకు ఒకసారి 90 రోజులు ఒకసారి వరుసగా మూడు సార్లు చేయాలని చెప్పారు. పత్తి పంట పూత పిందా రాలకుండా రైతులకు ఎకరానికి 1కేజీ మెగ్నీసియం సల్ఫేట్ మరియు బోరాన్‌ను 250 గ్రాములు పొడిని నీటిలో కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. అలాగే రాబోయే రోజుల్లో వర్షాలు కురవనట్టుయతే , మల్టీ-కె ఎరువును ఎకరానికి 1 కిలోల చొప్పున పిచికారీ చేసుకోవాలని తెలిపారు.ఖరీఫ్ లో వేసే కంది పంటలో అంతర పంటగా పెసలు 1:4 నిష్పత్తిలో లో వేసుకోవాలి అని సూచించారు స్వల్పకలికా రకాలు అయిన కంది రకం ఐ సి పి ఎల్ -20338 ను మరియు పెసర ఎల్ జి జి- 460, ఎల్ జి జి-407 రకము అంతర పంటలుగా వేసుకోవాలని సూచించారు దీని వల్ల అధిక ఆదాయ పోదడమే కాకుండా భూమి యెక్క సారనికి ఉపయోగం పడుతుంది అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై. అమీర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# ఈనెల 30న గిరిజన వర్సిటీ స్నాతకోత్సవం

### తొలి స్నాతకోత్సవానికి రానున్న రాష్ట్రపతి

విజయనగరం, జూన్26 విజయనగరంలోని గిరిజన విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం కోసం ఆమె ఈ నెల 30న రాష్ట్రానికి రానున్నారు. విశ్వవిద్యాలయానికి సంబంధించిన సొంత భవనాలు ఇంకా సిద్ధం కాకపోవడంతో, ఈ స్నాతకోత్సవ కార్యక్రమాన్ని విశాఖపట్నంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేశ్? పాల్గొంటారు. రాష్ట్ర విభజన అనంతరం గత టీడీపీ ప్రభుత్వ హయాంలో విజయనగరం జిల్లా కొత్తవలస మండలం రెల్లి వద్ద సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీకి శంకుస్థాపన జరిగింది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ విశ్వవిద్యాలయ స్థలాన్ని మెంటాడ దత్తిరాజేరు మండలాల సరిహద్దు ప్రాంతానికి మార్చారు అక్టోబర్ 2023లో కొత్తగా శంకుస్థాపన చేశారు. అయితే, ఆ తర్వాత ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టలేదు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, జూలై 2024లో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా చినమేడపల్లి మర్రివలస గ్రామాల్లో 519 ఎకరాల విస్తీర్ణంలో రూ.834 కోట్ల వ్యయంతో భవనాలను నిర్మిస్తున్నారు. అకడమిక్ బ్లాక్‌లోని ఐదు భవనాలు పరిపాలనా భవనం (అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్) నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ ఏడాది భవనాలు అప్పగించిన వెంటనే తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. నాణ్యమైన నిర్మాణం జరిగేలా పర్యవేక్షణ కొనసాగుతోందని, వచ్చే ఏడాది నాటికి ప్రాజెక్ట్ మొత్తం పూర్తవుతుందని అధికారులు పేర్కొన్నారు.సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ భవనాలు ఇంకా వినియోగానికి పూర్తిగా సిద్ధం కానప్పటికీ తొలి స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రారంభ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ నెల 30న విశాఖపట్నం చేరుకుంటున్నారు. విజయనగరంలోని సెంట్రల్ యూనివర్సిటీ భవనాల నిర్మాణం ఇంకా పూర్తి కాకపోవడంతో విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగే స్నాతకోత్సవంలో రాష్ట్రపతి పాల్గొంటారు. రాష్ట్రపతి పర్యటనకు ముందు విశాఖపట్నంలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అభిజిత్ కిషోర్ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పరిశీలించారు. కార్యక్రమ నిర్వహణ, ప్రోటోకాల్, భద్రత, వాహనాల పార్కింగ్, అతిథుల కోసం సీటింగ్ ఏర్పాట్లు అత్యవసర సేవలపై వారు అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్, ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి కూడా పాల్గొనాల్సి ఉన్నందున, వారు సంబంధిత అంశాలన్నింటినీ క్షుణ్ణంగా సమీక్షించారు.

# లండన్‌లో కామారెడ్డి యువకుడి అనుమానాస్పద మృతి

కామారెడ్డి,జూన్26 లండన్‌లో తెలంగాణకు చెందిన ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం తలమడ్ల గ్రామానికి చెందిన సావుసాని శ్రీనాథ్ రెడ్డి (25) రెండు రోజుల క్రితం అనుమానాస్పద రీతిలో మృతి చెందాడు. ఉన్నత చదువుల కోసం శ్రీనాథ్ గతేడాదే లండన్‌కు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. మధుసూదన్ రెడ్డి, మంజుల దంపతుల కుమారుడు శ్రీనాథ్ రెడ్డి లండన్‌లోని లీసెస్టర్ యూనివర్సిటీలో ఎంఎస్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. రెండు రోజుల క్రితం స్నేహితుడి పుట్టినరోజు వేడుకలకు వెళ్లిన శ్రీనాథ్.. రాత్రి అక్కడే నిద్రించాడు. తెల్లవారేసరికి విగతజీవిగా పడి ఉన్నట్లు స్నేహితులు అక్కడే ఉన్న శ్రీనాథ్ బంధువులకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకొని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు.

ఈ మరణ వార్తతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన తమ కుమారుడు కానరాని శ్రీనాథ్ మృతదేహాన్ని సాధ్యమైనంత త్వరగా స్వగ్రామానికి తీసుకువచ్చేలా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు పల్స్ పోలియో ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

ఐ ఎన్ బి టైమ్స్ విజయవాడ జూన్ 27 జూన్ 28న నిర్వహించనున్న “పోలియో ఆదివారం” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం నగరంలోని ఓల్డ్ జీజీహెచ్ వద్ద నిర్వహించిన పల్స్ పోలియో అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పుట్టినప్పటి నుంచి ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి జూన్ 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోలేని పిల్లలకు సోమవారం, మంగళవారం వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చుక్కలు వేస్తారని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 1,69,810 మంది ఐదేళ్లలోపు చిన్నారులను లక్ష్యంగా తీసుకుని 966 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లోని 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లోని 47 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. సోమవారం, మంగళవారం రోజుల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు జిల్లాలోని 6,71,409 గృహాలను సందర్శించి, ఏ ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా పోలియో చుక్కలు వేయించి ఇంటింటికీ మార్కింగ్ నిర్వహిస్తారని వివరించారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు వంటి రద్దీ ప్రాంతాల్లో 35 ట్రాన్సిట్ పాయింట్లను ఏర్పాటు చేయడంతో పాటు 34 మొబైల్ బృందాలను ప్రత్యేకంగా నియమించినట్లు తెలిపారు.





ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు 4,274 మంది వ్యాక్సినేటర్లు, 104 మంది రూట్ సూపర్‌వైజర్లు విధులు నిర్వర్తించనున్నారని, మొత్తం 3.10 లక్షల పోలియో డోసులను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

అన్ని శాఖల సమన్వయంతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో వెన్నెల శ్రీను, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సీహెచ్ఎంఓ డా. అర్జునరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఇందుమతి దేవి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. ఎం.శరత్ బాబు, డా. నవీన్, డా. సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నేత దివంగత గొట్టిముక్కల పద్మారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత...



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 27తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారుడు దివంగత నేత గొట్టిముక్కల పద్మారావు కుటుంబ సభ్యులను శనివారం తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శిం చారు. ఈ సందర్భంగా పద్మారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కూకట్పల్లి ప్రాంతం నుండి గొట్టిముక్కల పద్మారావు తన వంతు కృషి చేశారని కొనియాడారు. పద్మారావు ఆకస్మిక మరణం తీరనిలోటని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వట్టిముక్కల పాండురంగారావు, గోట్టిముక్కల వెంకటేశ్వరరావు, సృజన, బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబల మహేష్ గౌడ్, మేకల సుదర్శన్, ఈ సునీల్ రెడ్డి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ఖండించిన శ్రీ చక్ర సిమెంట్ యాజమాన్యం




ఐ ఎన్ బి టైమ్స్ పల్నాడు ప్రతినిధిజూన్ 27శ్రీ చక్ర సిమెంట్ లిమిటెడ్ యాజమాన్యం పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారుకొన్ని మీడియా వేదికలు మరియు సోషల్ మీడియాలో శ్రీ చక్ర సిమెంట్ లిమిటెడ్‌కు సంబంధించి ప్రచారంలో ఉన్న వార్తలపై సంస్థ యాజమాన్యం ఈ ప్రకటన విడుదల విడుదల చేశారు


సంస్థ భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై యాజమాన్యం మరియు కార్మిక సంఘాల మధ్య ఇప్పటివరకు ఎలాంటి అధికారిక సమావేశం జరగలేదని యాజమాన్య ప్రతినిధులు సోమవారం ఫ్యాక్టరీకి వచ్చి కార్మిక ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నారు. ఆ సమావేశంలో అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించిన అనంతరం మాత్రమే తదుపరి నిర్ణయాలు మరియు అధికారిక సమాచారం వెల్లడించబడుతుందని అన్నారు.అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంస్థకు ?60 కోట్లు చెల్లించాల్సి ఉందని ప్రచారంలో ఉన్న వార్తలు పూర్తిగా అవాస్తవం. యాజమాన్యం తరఫున అలాంటి అధికారిక ప్రకటన ఎప్పుడూ చేయలేదు.అందువల్ల, అధికారిక సమాచారం కోసం సంస్థ యాజమాన్యం విడుదల చేసే ప్రకటనలను మాత్రమే విశ్వసించవలసిందిగా కోరుచున్నాము అని శ్రీ చక్ర సిమెంట్ లిమిటెడ్ యాజమాన్యం. అని అన్నారు

# ముటుకూరులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఐ ఎన్ బి టైమ్స్ దుర్గి జూన్ 27:దుర్గి మండలం ముటుకూరు గ్రామ శివారులో శనివారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో పేకాట స్థావరంపై దుర్గి పోలీసులు దాడి నిర్వహించారు.

ఎస్ఐ బి. గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.7,830 నగదుతో పాటు 3 ద్విచక్ర వాహనాలు, 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలైన పేకాట, కోడిపందాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గోపాల్ స్పష్టం చేశారు


# మైత్రీ మూవీ మేకర్స్‌లో నవీన్ పోలిశెట్టి



టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నవీన్ పోలిశెట్టి తన తదుపరి క్రేజీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించేందుకు సర్వం సిద్ధం చేసుకున్నాడు. 'అనగనగా ఒక రాజు' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, వంద కోట్ల క్లబ్‌లో చేరి తన మార్కెట్ స్టామినాను నిరూపించుకున్న నవీన్.. తన కొత్త సినిమాను లైన్‌లోపెట్టాడు. అగ్ర నిర్మాణ సంస్థ అయిన మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతుంది. నవీన్ పోలిశెట్టి మార్కెట్ పరిధిని దృష్టిలో ఉంచుకుని ఈ కలయికపై మైత్రీ సంస్థ చాలా నమ్మకంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రాకముందే నవీన్ పోలిశెట్టి సోషల్ మీడియా వేదికగా చేసిన ఒక వినూత్న ప్రమోషన్ ప్రస్తుతం నెట్టింట సంచలనంగా మారింది. సినీ ఇండస్ట్రీలోని నలుగురు టాప్ కమర్షియల్ డైరెక్టర్స్ ప్రశాంత్ నీల్, సుకుమార్, లోకేష్ కనగరాజ్, మరియు రిషబ్ శెట్టిలతో కలిసి దిగిన ఒక అదిరిపోయే ఫన్నీ రీల్‌ను ఆయన షేర్ చేశాడు. ఈ దర్శకుల సినిమాల బాక్సాఫీస్ వసూళ్లను ఉద్దేశిస్తూ.. దీనిని తన కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన 'రూ. 5000 కోట్ల ఫ్రేమ్' అని నవీన్ చమత్కరించాడు. ఈ వైరల్ వీడియో ద్వారా మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో తన తదుపరి చిత్రం రాబోతోందని నవీన్ క్లారిటీ ఇచ్చాడు. దీనికి స్పందనగా మైత్రీ మూవీ మేకర్స్ కూడా నవీన్‌ను తమ ప్రొడక్షన్ ఫ్యామిలీలోకి ఆహ్వానిస్తూ.. ఒక ఫుల్-ఆన్ ఎంటర్‌టైనర్ లోడింగ్ అవుతోందని

వెల్లడించింది. అయితే ఈ సరికొత్త ప్రాజెక్ట్‌ను పూర్తి స్థాయి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించ నున్నారు. 'సైరన్' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న తమిళ దర్శకుడు ఆంటోనీ భాగ్యరాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు సినీ వర్గాల్లో గట్టి ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం స్క్రిప్టింగ్, ప్రీ-ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసిన చిత్ర బృందం, త్వరలోనే షూటింగ్‌ను ప్రారంభించి, వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్లాన్ చేస్తోంది. నవీన్ పోలిశెట్టి అద్భుతమైన కామిక్ టైమింగ్, ఆంటోనీ భాగ్యరాజ్ టేకింగ్, మరియు మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువల కలయికలో రాబోతున్న ఈ చిత్రంపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# రాకాలో పవర్‌ఫుల్ రోల్‌లో రష్మిక




నెగెటివ్ షేడ్‌లో ఉంటుందని ప్రచారం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'రాకా' గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక క్రేజీ అప్‌డేట్ తెగ హల్‌చల్ చేస్తోంది. 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాలతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన అల్లు అర్జున్, రష్మిక మందన్న హిట్ కాంబో ఈ సినిమాతో మరోసారి రిపీట్ కాబోతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో బలమైన వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈసారి వీరిద్దరి కాంబినేషన్ మరింత విభిన్నంగా ఉండబోతోందని సమాచారం.

ఇప్పటివరకు బన్నీతో కేవలం రొమాన్స్ చేసిన రష్మిక, ఈ సినిమాలో సరికొత్తగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుందని ప్రచారం సాగుతోంది. కథను పూర్తిగా మలుపు తిప్పే ఒక కీలకమైన పాత్ర కోసం దర్శకుడు అట్లీ ఆమెను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ముంబైలో జరుగుతున్న భారీ యాక్షన్ షెడ్యూల్‌లో రష్మిక కూడా జాయిన్ అయినట్లు బాలీవుడ్ వర్గాల సమాచారం. 'పుష్ప' సిరీస్ బ్లాక్‌బస్టర్ హిట్ అవ్వడంతో అల్లు అర్జున్‌కి రష్మిక ఒక 'లక్కీ చార్మ్' అని, అందుకే ఆమెను ఈ ప్రాజెక్ట్‌లోకి తీసుకున్నారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. కాగా, ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ప్రధాన నాయికగా నటిస్తుండగా, రష్మికతో పాటు మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుక్ ఖాన్ కూడా ఈ సినిమాలో ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో మెరవనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రేజీ తారాగణంతో అంచనాలను పెంచేస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై చిత్ర యూనిట్ నుండి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.



# ఇరుముడి కట్టు పాట 29న విడుదల




మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా టాలెంటెడ్ డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న

డివోషనల్ డ్రామా 'ఇరుముడి'. మైత్రీ మూవీ మేకర్స్, టి-సిరీస్ సంయుక్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్‌ను చిత్ర బృందం ప్రకటించింది. ఈ సినిమా నుంచి మొదటి పాట 'ఇరుముడి కట్టు' పాటను జూన్ 29వ తేదీన ఉదయం 11:07 గంటలకు విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని ఈ ఆగస్ట్ 21న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.

ˇవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తుండగా,

సాయి కుమార్, బేబీ నక్షత్ర, విష్ణుశర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాలో రవితేజ సరికొత్త డివోషనల్ లుక్‌లో కనిపించనున్నారు. ఒక తండ్రి, కూతురి మధ్య ఉండే ఎమోషనల్ బాండింగ్, అయ్యప్ప స్వామి మాల ధారణ ద్వారా ఒక వ్యక్తి జీవితంలో వచ్చే ఆధ్యాత్మిక మార్పుల చుట్టూ ఈ కథ తిరగనుంది. రవితేజ కెరీర్‌లోనే ఇదొక విభిన్నమైన చిత్రంగా నిలవబోతోంది.





# భాగ్యారాజ్ మృతికి పలువురు ప్రముఖుల సంతాపం

**నమ్మలేకపోతున్నామన్న చిరు, వెంకటేశ్, రాధిక, సుహాసిని**

ప్రముఖ దర్శకుడు, నటుడు కె.భాగ్యరాజ్ మృతి పట్ల నటులు చిరంజీవి, వెంకటేశ్, రాధిక, సుహాసిని వంటి స్టార్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆయన చివరి వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. గురువారం ఆయన నటి కుష్బూ కూతురు పెళ్లికి హాజరయ్యారు. అక్కడి చిరంజీవి, వెంకటేశ్, నాగార్జునల తో సరదాగా సంభాషించారు.

వారితో కలిసి వేదికపైకి వెళ్లి వధూవరులను ఆశీర్వదించారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అలాగే పలువురు సినీతారలు కూడా భాగ్యరాజ్‌కు నివాళులు అర్పిస్తూ వీడియోలు పోస్ట్ చేశారు. 'నేను 50 ఏళ్ల క్రితం పరిచయం చేసిన కె.భాగ్యరాజ్ ఈరోజు లేదనే వార్త తీవ్ర వేదనకు గురిచేసింది. తమిళ చిత్ర పరిశ్రమ ఒకే నెలలో ఇద్దరు రాజుల్ని కోల్పోయింది' అని విశ్వనాయకుడు కమల్‌హాసన్ ట్వీట్‌లో పేర్కొన్నారు. 'భాగ్యరాజ్ నాకు మంచి స్నేహితుడు. తెలుగు సినిమా ఇండస్ట్రీకి రావడానికి ముందు తమిళంలో చేసిన చివరి చిత్రం 'డార్లింగ్ డార్లింగ్ డార్లింగ్' ఆయన దర్శకత్వంలోనే! కష్టపడి ఎదిగిన దర్శకుడాయన.

ఇప్పుడు ఆయన మన మధ్య లేరనే విషయాన్ని నమ్మలేకపోతున్నా' అని సుమన్ పేర్కొన్నారు. 'దర్శకుడు భాగ్యరాజ్ ఇకలేరని విషయం నమ్మలేకపోతున్నా. గొప్ప దర్శకుడు, అసాధారణ నటుడు. సామాజిక సందేశాలున్న ఎన్నో సినిమాలు ఆయన దర్శకత్వంలో వచ్చాయి. తమిళ చిత్రసీమ గొప్ప మేధావుల్లో ఒకరిని కోల్పోయిందని నటి సిమ్రానసంతాపం తెలిపారు.

# భాగ్యరాజ్ భౌతిక కాయానికి సిఎం విజయ్ నివాళి



ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం

తమిళ సినీ పరిశ్రమలో ప్రముఖ దర్శకుడు, నటుడు, స్క్రీన్‌ప్లే రచయిత కే భాగ్యరాజ్ శనివారం చెన్నైలో గుండెపోటుతో కన్నుమూసారు. భాగ్యరాజ్ మృతి పట్ల తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్, సూపర్ స్టార్ రజనీకాంత్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాగ్యరాజ్ భార్య పూర్ణిమ, కుమారుడు శంతనుతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ గాఢ సానుభూతిని తెలియజేశారు. తమిళ చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా భాగ్యరాజ్ అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది.